క్లుప్తంగా

ఘనంగా అష్టోత్తర శతకలశాభిషేకం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం అష్టోత్తర శత కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలోని కల్యాణ మండపంలో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు 108 కలశాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగించారు. అక్కడి నుంచి శ్రీరామ చంద్ర పుష్కరిణికి తీసుకెళ్లి అక్కడ ఊంజల్‌సేవ వేడుకగా నిర్వహించారు. తర్వాత పుష్కరిణి హారతి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, సురేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డికి డాక్టరేట్



మధుసూదన్‌రెడ్డి

తిరుపతి సిటీ : ఎస్వీయూ ఎడ్యుకేషన్ విభాగపు పరిశోధక విద్యార్థి జి.మధుసూదన్‌రెడ్డి డాక్టరేట్ పట్టా పొందారు. ఆయన రిటైర్డ్ ప్రొఫెసర్ దయాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌ఫ్లూయన్స్ ఆఫ్ అడ్జస్ట్‌మెంట్ ప్రాబ్లమ్స్ ఆన్ ది అచీవ్‌మెంట్ ఆఫ్ ఎస్సీ స్టూడెంట్స్ ఇన్ రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్సియల్ స్కూల్స్ అనే అంశంపై పరిశోధన పత్రాలు సమర్పించారు. ఇందుకు గానూ ఆయనకు డాక్టరేట్ వరించింది.

తమిళనాడు భక్తుడి మృతి

తిరుమల : తుంబురు తీర్థ ముక్కోటికి వెళ్లి స్వామివారిని దర్శించుకుని తిరిగి వస్తున్న భక్తుడు గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. తిరుమల టుటౌన్ పీఎస్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలమేరకు.. తమిళనాడు రాష్ట్రం, కాంచీపురానికి చెందిన రామకృష్ణన్ దక్షిణామూర్తి(50) కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చారు. అనంతరం తుంబురు తీర్థానికి వెళ్లారు. పాపవినాశనం నుంచి తుంబురు తీర్థానికి దాదాపు ఏడు కిలోమీటర్లు నడిచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని అంబులెన్స్‌లో టీటీడీ అశ్విని ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే దక్షిణామూర్తి మృతి చెందినట్టు నిర్ధారించారు. గుండెపోటుకు గురై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని స్వస్థలానికి తరలించారు.

పున్నమి వెన్నెల్లో కల్యాణ వెంకన్న


గరుడ వాహనంపై దర్శనమిస్తున్న గోవిందుడు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు సోమవారం రాత్రి గరుడవాహనంపై భక్తులను అనుగ్రహించారు. పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున స్వామివారిని సుప్రభాత సేవలో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. తదుపరి స్వామివారిని అభిషేక సేవను నిర్వహించి, మరకత మాణిక్యాలు, వజ్రవైఢూర్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. తదుపరి సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్‌కాంతుల నడుమ స్వామివారికి ఊంజల్‌సేవను కనుల పండువగా నిర్వహించారు. అనంతరం గోవిందుడు తనకు ప్రీతిపాత్రమైన గరుడునిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజీ రంగాచార్యులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృత్యుంజయ స్వామికి శాస్త్రోక్తంగా పూజలు


విశేషాలంకారంలో మృత్యుంజయస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పాలు, పంచామృతం, చందనం, విభూతి, పచ్చకర్పూరంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పలురకాల పుష్పాలు, గజమాల, వెండి నాగాభరణంతో మృత్యుంజయస్వామిని శోభాయమానంగా అలంకరించారు. ధూప, దీప నైవేద్యాలు, మహా మంగళహారతులు సమర్పించారు.

పెద్ద నగరాలకు దీటుగా తిరుపతి

- చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయండి
- తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి


మాధవనగర్ మహిళలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : దేశంలోని నగరాలే ఆశ్చర్యపోయేలా తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి సగర్వంగా చెప్పారు. సోమవారం తిరుపతి లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఉపాధ్యాయులు, తిరుపతి మాధవనగర్‌లోని మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతితో తనకు విడదీయలేని బంధం ఉందని, తిరుపతి ఎలా అభివృద్ధి చెందిందో మీరే చుస్తున్నారు కదా ఇదంతా తిరుపతిపై తనకున్న ప్రేమ, మమకారంతోనే ఇవన్నీ చేయగలిగానని చెప్పారు. తిరుపతి నగరం ఊహించని విధంగా అభివృద్ధి చెందింది గనుకే నేడు విద్య, వైద్యంతో పాటు ఐటీ కంపెనీలు సైతం తిరుపతి వైపు చూస్తున్నాయని తెలిపారు. దాంతో పాటు పారిశ్రామికవేత్తల చూపు మన నగరంపై పడిందన్నారు. తిరుపతి నగరంలో ఇప్పటివరకు 20 మాస్టర్‌ప్లాన్ రోడ్లే కాకుండా 7 ఫ్రీలెఫ్ట రోడ్లు, 5 స్లిప్‌వే రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, కూడళ్ల సుందరీకరణ చేసి ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చేయగలిగానని చెప్పారు.

ఐటీ ఇండస్ట్రీలు తీసుకొస్తాం..

భవిష్యత్‌లో మరో 14 మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించే ప్రణాళికలు కూడా రూపొందించామని డిప్యూటీ మేయర్, తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతికి భవిష్యత్‌లో ఐటీ ఇండస్ట్రీలు తీసుకొచ్చేలా అడుగులు వేస్తున్నానని, అందుకోసం ఇప్పటికే పలు మిడ్ సైజ్ కంపెనీలతో చర్చించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తిరుపతిని నేరరహిత నగరంగా మార్చడానికి ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి 4 వేల సీసీ కెమెరాలతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా నీడలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నానని తెలిపారు. పారిశుద్ధ్యం విషయంలో తిరుపతిని అగ్రస్థానంలో నిలపాలనేదే తన తపన అన్నారు. రానున్న ఎన్నికల్లో కులాలను చూసి ఓట్లు వేయకుండా తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభినయ్‌రెడ్డి అభ్యర్థించారు.

మీరే మా ఎమ్మెల్యే..

ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇంత చిన్నవయసులోనే ఇంత పెద్ద ఆలోచనలతో గత 40 ఏళ్లలో ఎవరికీ సాధ్యం కాని విధంగా తిరుపతిని అద్భుతంగా అభివృద్ధి చేసిన మీకు కాకపోతే మరెవరు మాకు ఎమ్మెల్యే అని ముక్తకంఠంతో నినదించారు. ఇన్నేళ్లల్లో ఎప్పుడూ ఇంత అభివృద్ధిని చూడలేదని, తిరుపతిలోని మాస్టర్‌ప్లాన్ రోడ్లలో వెళ్తుంటే పెద్ద నగరాల్లో వెళ్తున్నామన్న ఆనందం కలుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిలో చేపట్టిన అభివృద్ధి విషయంలో మీరు చరిత్రలో నిలిచిపోతారు.. మీరే మా ఎమ్మెల్యే అభినయ్ అంటూ దుశ్శాలువలు కప్పి అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.



స్థానికులకు అభివాదం చేస్తూ ముందుకు కదులుతున్న భూమన అభినయ్ రెడ్డి, చిరుసత్కారం అందుకుంటూ..

ఎన్నికలకు సన్నద్ధం కండి


మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి

తిరుపతి కల్చరల్: మహాపురుషుల త్యాగాల స్ఫూర్తిగా జరగబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలని బీఎస్పీ రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో సోమవారం సాయంత్రం తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన అభ్యర్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి మాట్లాడుతూ ఇంటింటికీ ఏనుగు గుర్తు వెళ్లే విధంగా ప్రచార వ్యూహాలను అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ జె.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మహాత్మా పూలే, అంబేడ్కర్, కాన్షీరాం త్యాగాలను బీసీ కులాలకు చెప్పి ఎన్నికల్లో వారిని కలుపుకుని పోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నేత బి.గౌతమ్, జోనల్ కోఆర్డినేటర్ పి.గుర్రప్ప, మల్లికల్, ప్రభాకర్, విజయ కుమార్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, నాలుగు జిల్లాల అభ్యర్థులు, నేతలు పాల్గొన్నారు.

నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నం

భాకరాపేట : నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన సంఘటన యడమవారిపల్లె వద్ద కలకలం రేపింది. భాకరాపేట పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నగొట్టిగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీ యడమవారిపల్లె వద్ద ఇటుకల బట్టీలో పనిచేస్తున్న కూలీకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో అలసిపోయిన తల్లి గుడిసెలో నిద్రిస్తోంది. అదే సమయంలో అక్కడ ఇటుకల బట్టీలో కూలీగా ఉన్న తమిళనాడుకు చెందిన వేలు అనే వ్యక్తి నాలుగేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న గుడిసెలోకి తీసుకెళ్లి నోటిలో గుడ్డ కుక్కి, లైంగిక దాడికి ప్రయత్నించాడు. చిన్నారి మూలుగుతున్న శబ్దాలు వినపడడంతో నిద్రపోతున్న తల్లి లేచి పక్కన ఉన్న గుడిసెలోకి వెళ్లి చూసి కేకలు వేసింది. చుట్టు పక్కల వారు వచ్చేలోపు నిందితుడు పారిపోయాడు. బాలిక తల్లిదండ్రులు, ఇటుకల బట్టీ యజమాని భాకరాపేట పోలీసులకు ఫిర్యాదు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భాకరాపేట పోలీసులు తెలిపారు. నిందితుని కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

బంగారు తిరుచ్చిపై పద్మావతిదేవి


బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిస్తున్న పద్మావతి అమ్మవారు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు సోమవారం ఉత్తరం ఫాల్గుణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం బంగారు తిరుచ్చిపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చిపై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు ఆశీనులై నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ మధుసూదన్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, ఏవీఎస్‌ఓ సతీష్ కుమార్, వీఐ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, గణేష్, అశోక్, సుభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు


చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీలో చేరినవారు

- భారీగా టీడీపీని వీడిన నాయకులు, కార్యకర్తలు
- విశ్వసనీయతే ప్రామాణికంగా పాలన అందిస్తాం: చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాంతాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసల జోరు కొనసాగుతోంది. సోమవారం ఎర్రావారిపాళెం మండలంలో వైఎస్సార్‌సీపీలో చేరేందుకు టీడీపీ శ్రేణులు క్యూ కట్టారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరేందుకు వచ్చిన వారందరికీ తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ కండువాలతో వారిని సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాపథమే అజెండాగా నాటి నుంచి నేటి వరకు విలువలకే ప్రాధాన్యం ఇస్తూ విశ్వసనీయతే ప్రాణంగా సీఎం జగనన్న పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చి ప్రజాక్షేత్రంలోకి దూసుకెళ్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాబలం మెండుగా ఉందన్నారు. యల్లమంద పంచాయతీ ఓ.యస్.గొల్లపల్లెకు చెందిన టీడీపీ నాయకులు మిట్టపల్లి వెంకటేశ్వరరెడ్డి, కానాల శ్రీకాంత్‌రెడ్డి, మడుం అనిల్‌కుమార్, కాల్వపల్లి రెడ్డెప్పరెడ్డి, ముంద్రే శ్రీనివాసులు, జోగి జగదీష్ ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో కుటుంబాలు పార్టీలో చేరాయి. అలాగే వీఆర్ అగ్రహారం పంచాయతీ అరవాండ్లపల్లె చెందిన మారంరెడ్డి హరినాథరెడ్డితో కలిసి పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో సుదర్శనరెడ్డి, మనోహర్‌రెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన పంగుణోత్తర ఉత్సవం


ఆలయ విమానప్రాకారం చుట్టూ ఊరేగుతూ దర్శనమిస్తున్న శ్రీగోవిందరాజస్వామి, శ్రీపుండరీకవల్లి అమ్మవారు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలోని శ్రీపుండరీకవల్లి అమ్మవారి పంగుణి ఉత్తర ఉత్సవం సోమవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి విశ్వరూప దర్శనం కల్పించారు. తర్వాత శ్రీపుండరీకవల్లి అమ్మవారి సన్నిధిలో వేడుకగా స్నపన తిరుమంజనం చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనాలతో స్నపన తిరుమంజనం, అనంతరం ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం శ్రీగోవిందరాజస్వామి వారు, శ్రీపుండరీకవల్లి అమ్మవారిని ఆలయ విమానప్రాకారం చుట్టూ ఊరేగింపు చేపట్టి అనంతరం ఊంజల్ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ నారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా గోవిందుని గరుడ సేవ

శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో సోమవారం పౌర్ణమి గరుడ సేవ వైభవంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి నాడు ఆలయంలో గరుడ సేవ నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సోమవారం రాత్రి 9.30 గంటలకు శ్రీగోవిందరాజస్వామి వారు తన ప్రియ భక్తుడైన గరుడునిపై అధిరోహించి నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

గొప్ప వైద్యులుగా ఎదగాలి


మాట్లాడుతున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎథికల్ సభ్యుడు ప్రొఫెసర్ డాక్టర్ రాయపు రమేష్‌బాబు

తిరుపతి కల్చరల్: మారుతున్న కాలనికి అనుగుణంగా, వైద్యరంగంలో వస్తున్న ఆధునిక వైద్యం నైపుణ్యాలను పెంపొందించుకుని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించి భవిష్యత్‌లో గొప్ప వైద్యులుగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎథికల్ సభ్యుడు ప్రొఫెసర్ డాక్టర్ రాయపు రమేష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం ఎస్వీ వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో పీజీ విద్యార్థులకు మెడికల్ ఎథిక్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో ఎప్పటికప్పుడు వ్యాప్తి చెందుతున్న కొత్త వ్యాధులకు మెడికల్ టెక్నాలజీలో ఎదుర్కోవాల్సిన వాటిలోని ఆవశ్యకతను, ప్రజలకు, రోగులకు అందించాల్సిన వైద్యం గురించి వివరించారు. ప్రజలకు అందిస్తున్న వైద్యంలో నియమ నిబంధనలను అనుసరించి వైద్యం చేయడంపై ప్రతి పీజీ వైద్య విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రానున్న రోజుల్లో వైద్యంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్న సందర్భాల్లో పాటించాల్సిన నియమ నిబంధనల గురించి పీజీ విద్యార్థులకు ఎథిక్స్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. అనంతరం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ వైద్యం చేసేటప్పుడు వైద్యం అందించేటప్పుడు ప్రతి యూజీ, పీజీ వైద్య విద్యార్థి వైద్యంపై మంచి అవగాహన, నైపుణ్యంతో పేద రోగులకు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ వైద్యరంగంలో ఎథిక్స్‌కు విరుద్ధంగా పోకుండా మంచి వైద్యం అందించి సంఘంలో గొప్ప వైద్యులుగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరీటి, అన్ని విభాగాల పీజీ వైద్య విద్యార్థులు, విభాగాధిపతులు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రసూతి వైద్యశాల డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

రోడ్డు దాటుతుండగా..

- గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రహదేవ్ సింగ్

చంద్రగిరి: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి తొండవాడ సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఝార్ఖండ్‌కు చెందిన రహదేవ్ సింగ్(26) చంద్రగిరిలోని ఓ వ్యక్తి వద్ద సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి పని ముగించుకుని జాతీయ రహదారిలోని సర్వీసు రోడ్డుపై మరో స్నేహితుడితో కలసి బైక్‌లో చంద్రగిరికి వస్తున్నాడు. వాహనంలో పెట్రోల్ లేకపోవడంతో ద్విచక్ర వాహనం ఆగిపోయింది. దీంతో రహదేవ్ సింగ్ పెట్రోల్ పట్టించుకునేందుకు సమీపంలోని ఓ దాబా వద్ద వాటర్ బాటిల్ కోసం రోడ్డు దాటే క్రమంలో తిరుపతి నుంచి బెంగళూరు వైపునకు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రహదేవ్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదానికి గల కారణాలను మృతుడి స్నేహితుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడు పని చేస్తున్న యజమానికి ఫోన్‌లో సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తిరుమలలో ఘనంగా హోలీ వేడుకలు



తిరుమల ఆలయం ఎదుట చిన్నారుల కేరింతలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట సోమవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఆలయం ముందు చిన్నారులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూలో..

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత వర్సిటీ (ఎన్‌ఎస్‌యూ)లో సోమవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని హోలీ కా దహనం, హోలీ మిలన్ సమారోహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ హోలీ అనేది వివిధ వర్ణాలతో కూడిన ఆనందకేళి అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలను, లాభనష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ సంతోషంతో సాగాలని పిలుపునిచ్చారు. చెడుపై మంచి సూచికే రంగుల పర్వదినమన్నారు. ప్రతి పౌరుడు ధార్మిక, నైతిక మార్గాన్ని ఎంచుకుని జీవితాన్ని సాఫీగా గడపాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కృష్ణేశ్వర్, డాక్టర్ కృష్ణ కుమార్ భార్గవ్, ప్రొఫెసర్ సత్యనారాయణ, చీఫ్ వార్డెన్ పి.వెంకట్రావు, ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


తిరుపతి సిటీ: ప్రసంగిస్తున్న వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి

హోలీ.. రంగులరంగేళి..

తిరుపతి కల్చరల్: ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో హోలీ సంబరాలు వేడుకగా నిర్వహించారు. ఏటా ఫాల్గుణ మాసం పౌర్ణమి నాడు హోలీ జరుపుకోవడం ఆనవాయితీ. సోమవారం తిరుపతి నగరంలోని చిన్నబజారు వీధి, కొత్త వీధి, కర్నాల వీధితో పాటు రాజస్తానీలు, మార్వాడీలు నివాసం ఉండే ప్రాంతాల్లో హోలీ సందర్భంగా ఉత్సాహ భరితంగా రంగులు వెదజల్లుతూ యువత కేరింతల నడుమ సంబరాలు జరుపుకున్నారు. అలాగే నగరవ్యాప్తంగా చిన్న పిల్లల నుంచి యువకులు వరకు అంతా రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.


కర్నాలవీధిలోని రాజస్తానీ మార్వాడీ యువత హోలీ సంబరాలు


పట్టణంలో హోలీ సంబరాలు

క్లుప్తంగా

వైభవంగా మహా కుంభాభిషేకం



స్వామివారిని దర్శించుకుంటున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట : ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీ శివపురంలో వెలసిన శ్రీశ్రీగుడిమిట్ట సిద్ధేశ్వర స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా శ్రీ మహానందీశ్వర సహిత శ్రీ నాగదేవత త్రయాహ్నిక ప్రతిష్ఠాపన అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం జరిగిన మహా కుంభాభిషేకం కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని గుడిమిట్ట సిద్ధేశ్వర స్వామి వారిని, శ్రీ మహా నందీశ్వర సహిత నాగదేవతను దర్శించుకున్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పున్నమి వెన్నెల్లో కల్యాణ వెంకన్న



గరుడ వాహనంపై దర్శనమిస్తున్న గోవిందుడు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు సోమవారం రాత్రి గరుడవాహనంపై భక్తులను అనుగ్రహించారు. పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున స్వామివారిని సుప్రభాత సేవలో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. తదుపరి స్వామివారిని అభిషేక సేవను నిర్వహించి, మరకత మాణిక్యాలు, వజ్రవైఢూర్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. తదుపరి సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్‌కాంతుల నడుమ స్వామివారికి ఊంజల్‌సేవను కనుల పండువగా నిర్వహించారు. అనంతరం గోవిందుడు తనకు ప్రీతిపాత్రమైన గరుడునిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజీ రంగాచార్యులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై పద్మావతిదేవి



బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిస్తున్న పద్మావతి అమ్మవారు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు సోమవారం ఉత్తరం ఫాల్గుణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం బంగారు తిరుచ్చిపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చిపై కొలువు దీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు ఆశీనులై నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ మధుసూదన్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, ఏవీఎస్ఓ సతీష్ కుమార్, వీఐ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, గణేష్, అశోక్, సుభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పందెం రాయుళ్ల అరెస్టు

భాకరాపేట : కోడిపందెం రాయుళ్లు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎర్రావారిపాళెం ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా.. ఎర్రావారిపాళెం మండలం కొటకాడపల్లె సమీపంలో రెండు కోడిపుంజులు, ఇద్దరు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.2100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఈశ్వరయ్య హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీలో చేరిన వారు



వీఆర్ అగ్రహారం పంచాయతీలో టీడీపీ నాయకుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- భారీగా టీడీపీని వీడిన నాయకులు, కార్యకర్తలు
- విశ్వసనీయతే ప్రామాణికంగా పాలన అందిస్తాం: చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాంతాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసల జోరు కొనసాగుతోంది. సోమవారం ఎర్రావారిపాళెం మండలంలో వైఎస్సార్‌సీపీలో చేరేందుకు టీడీపీ శ్రేణులు క్యూ కట్టారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరేందుకు వచ్చిన వారందరికీ తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ కండువాలతో వారిని సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాపథమే అజెండాగా నాటి నుంచి నేటి వరకు విలువలకే ప్రాధాన్యం ఇస్తూ విశ్వసనీయతే ప్రాణంగా సీఎం జగనన్న పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చి ప్రజాక్షేత్రంలోకి దూసుకెళ్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాబలం మెండుగా ఉందన్నారు.
యల్లమంద పంచాయతీ ఓ.యస్.గొల్లపల్లెకు చెందిన టీడీపీ నాయకులు మిట్టపల్లి వెంకటేశ్వరరెడ్డి, కానాల శ్రీకాంత్‌రెడ్డి, మడుం అనిల్‌కుమార్, కాల్వపల్లి రెడ్డెప్పరెడ్డి, ముంద్రే శ్రీనివాసులు, జోగి జగదీష్ ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో కుటుంబాలు పార్టీలో చేరాయి. అలాగే వీఆర్ అగ్రహారం పంచాయతీ అరవాండ్లపల్లె చెందిన మారంరెడ్డి హరినాథరెడ్డితో కలిసి పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో సుదర్శనరెడ్డి, మనోహర్‌రెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పంగుణోత్తర ఉత్సవం



ఆలయ విమానప్రాకారం వద్ద దర్శనమిస్తున్న శ్రీగోవిందరాజస్వామి, శ్రీపుండరీకవల్లి అమ్మవారు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలోని శ్రీపుండరీకవల్లి అమ్మవారి పంగుణి ఉత్తర ఉత్సవం సోమవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి విశ్వరూప దర్శనం కల్పించారు. తర్వాత శ్రీపుండరీకవల్లి అమ్మవారి సన్నిధిలో వేడుకగా స్నపన తిరుమంజనం చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనాలతో స్నపన తిరుమంజనం, అనంతరం ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం శ్రీగోవిందరాజస్వామి వారు, శ్రీపుండరీకవల్లి అమ్మవారిని ఆలయ విమానప్రాకారం చుట్టూ ఊరేగింపు చేపట్టి అనంతరం ఊంజల్ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ నారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

కర్షక, కార్మికులకు అండగా వైఎస్సార్‌సీపీ



ఆముదాలకోన ఎస్టీ కాలనీలో స్వాగతం పలుకుతున్న మహిళలు

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించండి
- 'మీతోనే..మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: కర్షక, కార్మిక లోకానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలిచిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి విజయదుందుభి మోగించనుందని చెవిరెడ్డి మంజుల అన్నారు. మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డితో కలసి ఆమె సోమవారం కల్‌రోడ్డుపల్లి పంచాయతీ పరిధిలో పర్యటించారు. ముందుగా ఆముదాల కోన ఎస్టీ కాలనీలో పర్యటించిన ఆమె ఇంటింటికీ తిరుగుతూ నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలంటూ ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రతి గ్రామంలో ప్రజలు పెద్దఎత్తున కర్పూర హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీతోనే..మీ మోహిత్ కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన వస్తోందన్నారు. చిన్న వయసులోనే తుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజకవర్గంలో రూ.987 కోట్లతో రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం, ఎంపీటీసీ సులోచన, డివిజన్ అధ్యక్షుడు దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వరలక్ష్మి, నాయకులు మట్టా మధుసూదన్ రెడ్డి, మోహన్ నాయుడు, పానేటి చెంగల్రాయులు, రమేష్, సారథి, బాలాజీ, అమరావతి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

మోహిత్‌ను మీ బిడ్డగా ఆదరించండి

- మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి



తిరుచానూరు పంచాయతీలో మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: 'వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించండి.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించండి.. మీ అందరికీ అందుబాటులో ఉంటాడు.. గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధిని యథావిధిగా కొనసాగాలంటే మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వండి..' అని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అభ్యర్థించారు. తిరుచానూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ‘మీ తోనే మీ మోహిత్’ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికి ప్రతి ఇంటా హారతులు పట్టారు. అనంతరం ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో పొందిన లబ్ధి, అలాగే చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేసుకుని మే 13న జరిగే పోలింగ్ నాడు ఆయన బిడ్డను గెలిపించాలని ఆమె కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేపట్టామన్నారు. ఈ అభివృద్ధి యథావిధిగా కొనసాగాలంటే మోహిత్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధు రెడ్డి, స్థానిక మహిళలు చెవిరెడ్డి లక్ష్మితో కలిసి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

పండుగ వాతావరణంలో ప్రచారం..

తిరుచానూరు పంచాయతీ పరిధిలో చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో శ్రీపరాశరేశ్వర స్వామివారి ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్ రెడ్డి, శంకర్, మునీంద్ర, లోకేష్ రెడ్డి, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి, లోకేష్ రెడ్డి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

వైఎస్సార్‌సీపీ గెలుపును ఎవరూ ఆపలేరు

- టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ జీపాలెం బ్రహ్మానందరెడ్డి



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్, కుంట్రపాకం మాజీ సర్పంచ్ జీపాలెం బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సోమవారం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తుమ్మలగుంటలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఆ కరోనా వంటి విపత్కర పరిస్థితిలో ప్రాణాలను పణంగా పెట్టి నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ఘనత చెవిరెడ్డి కుటుంబానిదే అన్నారు. పార్టీలు రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లోనూ చెవిరెడ్డి కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటారని, అత్యధిక మెజార్టీతో మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, యాదవ మహాసభ జాతీయ నాయకులు సోంప్రకాష్ పాల్గొన్నారు.

నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నం

భాకరాపేట : నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన సంఘటన యడమవారిపల్లె వద్ద కలకలం రేపింది. భాకరాపేట పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నగొట్టిగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీ యడమవారిపల్లె వద్ద ఇటుకల బట్టీలో పనిచేస్తున్న కూలీకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో అలసిపోయిన తల్లి గుడెసెలో నిద్రస్తోంది. అదే సమయంలో అదే ఇటుకల బట్టీలో కూలీగా ఉన్న తమిళనాడుకు చెందిన వేలు అనే వ్యక్తి నాలుగేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న గుడెసెలోకి తీసుకెళ్లి నోటిలో గుడ్డ కుక్కి, లైంగిక దాడికి ప్రయత్నించాడు. చిన్నారి మూలుగుతున్న శబ్దాలు వినపడడంతో నిద్రపోతున్న తల్లి లేచి పక్కన ఉన్న గుడెసెలోకి వెళ్లి చూసి కేకలు వేసింది. చుట్టు పక్కల వారు వచ్చే లోపు నిందితుడు పారిపోయాడు. బాలిక తల్లిదండ్రులు, ఇటుకల బట్టీ యజమాని భాకరాపేట పోలీసులకు ఫిర్యాదు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భాకరాపేట పోలీసులు తెలిపారు. నిందితుని కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు దాటుతుండగా..

- గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రహదేవ్ సింగ్

చంద్రగిరి: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి తొండవాడ సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఝార్ఖండ్‌కు చెందిన రహదేవ్ సింగ్(26) చంద్రగిరిలోని ఓ వ్యక్తి వద్ద సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి పని ముగించుకుని జాతీయ రహదారిలోని సర్వీసు రోడ్డుపై మరో స్నేహితుడితో కలసి బైక్‌లో చంద్రగిరికి వస్తున్నాడు. వాహనంలో పెట్రోల్ లేకపోవడంతో ద్విచక్ర వాహనం ఆగిపోయింది. దీంతో రహదేవ్ సింగ్ పెట్రోల్ పట్టించుకునేందుకు సమీపంలోని ఓ దాబా వద్ద వాటర్ బాటిల్ కోసం రోడ్డు దాటే క్రమంలో తిరుపతి నుంచి బెంగళూరు వైపునకు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రహదేవ్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదానికి గల కారణాలను మృతుడి స్నేహితుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడు పని చేస్తున్న యజమానికి ఫోన్‌లో సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజల సంక్షేమం మా బాధ్యత

- వచ్చే ఎన్నికల్లో మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి
- చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పిలుపు



మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధి, సంక్షేమం మా బాధ్యత అని.. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించే బాధ్యత మీదే అని ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని మొగరాల పంచాయతీలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు హర్షిత్‌రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మొగరాల పంచాయతీలోని చల్లావారిపల్లి, గెరికనెట్టు, తూర్పుపల్లి, గొల్లపల్లి, తలారివారిపల్లి, గెనుమగట్టుపల్లి, మొగరాల, చిన్న హరిజనవాడ గ్రామాల్లో పర్యటించారు. అలాగే స్థానికంగా గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకే తెచ్చిన ఘనత సీఎం జగనన్నదే అని కొనియాడారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, భావితరాల భవిష్యత్ మారాలన్నా తిరిగి జగనన్నను సీఎంగా గెలిపించుకోవాలని సూచించారు. తండ్రి బాటలో నడుస్తూ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, అలాగే పంచాయతీల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ప్రతి పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టడంలో మోహిత్‌రెడ్డి కృషి చాలా ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోహిత్‌రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.

ఇఫ్తార్ విందులో హర్షిత్‌రెడ్డి

మండలంలోని మొగరాల మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు, ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, కపిలీశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, ఖాజామస్తాన్, నరసారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సయ్యద్‌బాషా, అబ్దుల్లాసాహెబ్, ముస్తఫా, రహీం, వినాయక, తులసీరామ్, మహదేవ, షాజహాన్, మనోహర్‌రెడ్డి, సర్పంచులు నాని, కళావతి, యువరాజు, గౌరీశంకర్‌రాజు, లోకనాథరెడ్డి, మునిరత్నంరెడ్డి, అన్నాబాబు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పెద్ద నగరాలకు దీటుగా తిరుపతి



మాధవనగర్ మహిళలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి

- చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయండి
- తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : దేశంలోని నగరాలే ఆశ్చర్యపోయేలా తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి సగర్వంగా చెప్పారు. సోమవారం తిరుపతి లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఉపాధ్యాయులు, తిరుపతి మాధవనగర్‌లోని మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతితో తనకు విడదీయలేని బంధం ఉందని, తిరుపతి ఎలా అభివృద్ధి చెందిందో మీరే చూస్తున్నారు కదా ఇదంతా తిరుపతిపై తనకున్న ప్రేమ, మమకారంతోనే ఇవన్నీ చేయగలిగానని చెప్పారు. తిరుపతి నగరం ఊహించని విధంగా అభివృద్ధి చెందింది గనుకే నేడు విద్య, వైద్యంతో పాటు ఐటీ కంపెనీలు సైతం తిరుపతి వైపు చూస్తున్నాయని తెలిపారు. దాంతో పాటు పారిశ్రామికవేత్తల చూపు మన నగరంపై పడిందన్నారు. తిరుపతి నగరంలో ఇప్పటివరకు 20 మాస్టర్‌ప్లాన్ రోడ్లే కాకుండా 7 ఫ్రీలెఫ్ట్ రోడ్లు, 5 స్లిప్‌వే రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, కూడళ్ల సుందరీకరణ చేసి ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చేయగలిగానని చెప్పారు.

ఐటీ ఇండస్ట్రీలు తీసుకొస్తాం..

భవిష్యత్‌లో మరో 14 మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించే ప్రణాళికలు కూడా రూపొందించామని డిప్యూటీ మేయర్, తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతికి భవిష్యత్‌లో ఐటీ ఇండస్ట్రీలు తీసుకొచ్చేలా అడుగులు వేస్తున్నానని, అందుకోసం ఇప్పటికే పలు మిడ్ సైజ్ కంపెనీలతో చర్చించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తిరుపతిని నేరరహిత నగరంగా మార్చడానికి ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి 4 వేల సీసీ కెమెరాలతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా నీడలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నానని తెలిపారు. పారిశుద్ధ్యం విషయంలో తిరుపతిని అగ్రస్థానంలో నిలపాలనేదే తన తపన అన్నారు. రానున్న ఎన్నికల్లో కులాలను చూసి ఓట్లు వేయకుండా తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభినయ్‌రెడ్డి అభ్యర్థించారు.